క్లుప్తంగా

నేడు ఉచిత వైద్యశిబిరం

రామన్నపేట: మండలంలోని సిరిపురం గ్రామంలో శనివారం హైదరాబాద్ యశోద ఆస్పత్రి సహకారంతో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు రామన్నపేట లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సిరిగిరెడ్డి సంజీవరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలతోపాటు, మందులను అందజేయనున్నట్లు తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.

నేడు సర్వసభ్య సమావేశం

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాపర్తి భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

గురుకుల పాఠశాలను తరలించొద్దు

భువనగిరిటౌన్ : పట్టణంలో ఉన్న అర్బన్ గురుకుల పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించొద్దని బీజేపీ పట్టణశాఖ అధ్యక్షుడు రత్నపు రంబాలరాం, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్టణం కపిల్ డిమాండ్ చేశారు. శుక్రవారం బీజేపీ యువ మోర్చా పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వినతి పత్రం ఎమ్మెల్యే కార్యాలయానికి అతికించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు బూరుగు మణికంఠ, మంగు నరసింహారావు, బట్టు క్రాంతి, కొలిచెలిమి మల్లికార్జున్, నాగు నరేష్, రత్నపురం శ్రీశైలం, కట్కమోజు ఉషా కిరణ్, ఎదగాని సంతోష్, కల్లూరి జహంగీర్, కుమ్మరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో వసతులు కల్పించాలి

భువనగిరిటౌన్ : బీబీనగర్ మండలంలోని గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గురుకుల పాఠశాల రిజనల్ కో ఆర్డీనేటర్ రజినికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ, ఏఐఎస్ఎఫ్ నాయకులు సందీప్, బాల నరసింహ, దయాకర్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

పాల సంఘం చైర్మన్‌గా రాంరెడ్డి

రాజాపేట : మండలంలోని జాల పాల ఉత్పత్తిదా రుల సహకార సంఘం ఎన్నికలను శుక్రవా రం నిర్వహించారు. పాల సంఘం చైర్మన్‌గా గొల్లపల్లి రాంరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. డైరెక్టర్లుగా కొండం ప్రభాకర్‌రెడ్డి, కల్లూరి కనకయ్యలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, కొన్యాల మల్లారెడ్డి, నర్సింరెడ్డి, బీకాం సింగ్, పరమేశ్వర్‌రెడ్డి, వెంకటయ్య, కనకయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

రక్త దాతలకు సన్మానం

మోత్కూరు : ప్రపంచ రక్త దాతల దినోత్సవాన్ని పురస్కరించుకొనిశుక్రవారం రక్త దానం చేసిన జె.సుబ్రహ్మణ్యశర్మ, అహ్మద్, మహమ్మద్‌అలీ, బాలెంల మధు, బండారు ప్రసాద్‌లను మోత్కూరు రెడ్‌క్రాస్ శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ మండల చైర్మన్ ఓ.సత్యనాథ్, ఉపాధ్యక్షులు ముప్ప వెంకట్‌రెడ్డి, కార్యదర్శి మెట్టు మంగేష్, పీహెచ్‌సీ డాక్టర్ అమరావతి, మధు, ప్రసాద్, చాడ మంజుల, సి.అంజయ్య, చంద్రమౌళి, వి.జహంగీర్ పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడికి..

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వచ్చిన ప్రధానోపాధ్యాయుడు గవ్వల రాములును శుక్రవారం పాఠశాలకు చెందిన పలువురు పూర్వ విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎర్ర ఐలయ్య, రాజు, చంద్రశేఖర్, గడసంతల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు భూములు కాపాడాలని వినతి

భువనగిరిటౌన్ : రాజాపేట మండలం బేగంపేట గ్రామంలోని సర్వే నంబర్ 173లో గల 5.9 ఎకరాల వక్ఫ్‌బోర్డు భూమిని కాపాడాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బేన్‌షామ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మహమ్మద్ మహమ్మ ద్ జబ్బార్, అహ్మద్, యాకూబ్, జాంగిర్, జాంగిర్, షాకీర్, ఫరీద్, రహీం, రషీద్, మోయి న్, షరీఫ్, షకీల్, రఫిక్ పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్‌కు విద్యార్థుల ఎంపిక

రాజాపేట : నేషన్ మీన్స్‌కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్)కు మండలానికి చెందిన పలువురు విద్యార్థులు ఎంపికయ్యారు. పారుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన మోత్కుపల్లి శ్రావిక, సుందు వైష్ణవి, రాసమల్ల మహావీర్ చంద్ర, అజేయ్‌కుమార్, దూదివెంకటాపురం పాఠశాలకు చెందిన గొల్లైన తేజస్విని, రాజాపేట బాలుర ఉన్నత పాఠశాకు చెందిన కొన్నె రుషిత, రఘునాథపురం పాఠశాలకు చెందిన పిట్టల వికాస్, బేగంపేట భోగ శరత్, నర్సింగ్, భవాణిలు ఎంపికైనట్లు ఆయా పాఠశాలల ప్రాధానోపాధ్యాయులు తెలిపారు.

బీబీనగర్: మండలంలోని గూడూరు జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 8వతరగతి విద్యార్థినులు బండిరాల తేజశ్రీ, బింగి సహస్ర, పూర్ణకంటి మనోజ్ఞలు కేంద్ర ప్రభుత్వం అందజేసే స్కాలర్ షిప్‌కు ఎంపికయ్యారు. విద్యార్థినులను శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

‘హోమియో’ వైద్యం అంతంతే..

- హోమియోపతి వైద్యశాలలో వైద్య సిబ్బంది కొరత
- వారంలో మూడు రోజులే అందుతున్న సేవలు
- ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్న రోగులు



ప్రభుత్వ హోమియోపతి వైద్యశాల

భూదాన్‌పోచంపల్లి : హోమియోపతి వైద్యం కోసమని.. ఎంతో ఆశతో మండల కేంద్రంలోని హోమియో వైద్యశాలకు వచ్చే రోగులకు హోమియో వైద్యం అంతంత మాత్రంగానే అందుతోంది. కరోనా తర్వాత ఆయుర్వేద వైద్యానికి ఆదరణ పెరిగింది. దీంతో దీర్ఘకాలిక రోగులు హోమియోపతి వైపు దృష్టి పెడుతున్నారు. అయితే పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ హోమియోపతి వైద్యశాలలో రెగ్యులర్ డాక్టర్ లేకపోవడంతో ప్రజలకు పూర్తిస్థాయిలో హోమియోపతి వైద్య సేవలు అందడం లేదు. హోమియోపతి ఆస్పత్రిలో ట్రీట్‌మెంట్ కోసం ప్రతిరోజు రోగులు పెద్ద సంఖ్యలో వస్తున్న సరైనా వైద్య సేవలు అందక రోగులు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. గతంలో దీర్ఘకాలిక రోగులతో పాటు సాధారణ రోగులతో ప్రతిరోజు 150 నుంచి 200 వరకు ఓపి ఉండేది. ప్రస్తుతానికి 10 నుంచి 20కి పడిపోయిందంటే పరిస్థితిని ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

వారంలో మూడు రోజులే..

మండల కేంద్రంలో హోమియో వైద్యశాలలో వారంలో మూడు రోజులే వైద్య సేవలు అందుతున్నాయి. ఈ వైద్యశాలకు రెగ్యులర్ వైద్యుడు లేకపోవడంతో ఆలేరు మండలం కొలనుపాక హోమియోపతి వైద్యశాల డాక్టర్ లలిత డిప్యూటేషన్‌పై ఇక్కడ గురు, శుక్ర, శనివారాలు మాత్రమే వైద్యసేవలందిస్తున్నారు. వారంలో మొదటి మూడు రోజులు ఆస్పత్రిలో వైద్య సేవలు అందించేవారు కరువయ్యారు. దీంతో ప్రతిరోజు మండలంలోని వివిధ గ్రామాల నుంచి వైద్య సేవల కోసం వచ్చే రోగులు నిరాశతో వెనుతిరిగిపోతున్నారు. అంతేగాక ఈ వైద్యశాలలో మూడేళ్లుగా ఫార్మాసిస్ట్ పోస్టు కూడా ఖాళీగానే ఉంటుంది.

నాలుగేళ్లుగా ఇదే పరిస్థితి..

గతంలో హోమియోపతి వైద్యశాలలో మండల వైద్యాధికారి, కంపౌండర్ (ఫార్మాసిస్ట్), అటెండర్ విధులు నిర్వర్తించేవారు. అయితే 2020లో వైద్యశాలలో పనిచేస్తున్న డాక్టర్‌ను ఎయిర్‌పోర్టులో వైద్య సేవల నిమిత్తం బదిలీచేశారు. ఆరు నెలల తరువాత ఆమెకు ప్రమోషన్ రావడంతో వేరే ప్రాంతానికి వెళ్లిపోయింది. కంపౌండర్ కూడా అనారోగ్యంతో మృతి చెందింది. ఉన్న అటెండర్ కూడా రిటైర్డ్ అయి వెళ్లిపోయాడు. దీంతో ఆసుపత్రిని తెరిచేవారులేక ఏడాదిన్నర పాటు మూతపడింది. ప్రస్తుతం స్వీపర్ వైద్యశాలను తెరుస్తున్నారు. గురు, శుక్ర, శనివారాలు మాత్రమే ఇక్కడ వైద్య సేవలందుతున్నాయి. రెగ్యులర్ డాక్టర్ లేనికారణంగా రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి హోమియో వైద్యశాలకు రెగ్యులర్ వైద్యుడిని, ఫార్మసిస్టును నియమించాలని, ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన హోమియో వైద్యసేవలు అందేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

రెగ్యులర్ వైద్యుడిని నియమించాలి



చాలా కాలంగా హోమియోపతి మందులు వాడుతున్నాను. మండల కేంద్రంలోని వైద్యశాలలో వైద్యుడు అందుబాటులో ఉండకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. చాలా మంది హోమియో వైద్యం కోసం వచ్చి వెనుతిరిగి పోతున్నారు. గత్యంతరం లేక మందులను ప్రైవేట్ మెడికల్ షాపులలో కొనుక్కోవాల్సి వస్తుంది. రెగ్యులర్ డాక్టర్‌ను నియమించి రోగులకు నిరంతర వైద్య సేవలందించాలని కోరుతున్నాం.

– హరినాథ్, భూదాన్‌పోచంపల్లి

మూడు రోజులు వైద్య సేవలందిస్తున్నాం



నాది ఆలేరు మండలం కొలనుపాక హోమియోపతి ఆస్పత్రిలో రెగ్యులర్ పోస్టింగ్. ఇక్కడ డిప్యూటేషన్‌లో వారంలో మూడు రోజుల పాటు అందుబాటులో ఉండి వైద్యసేవలందిస్తున్నాం. వచ్చే రోగులకు కూడా ఏరోజుల్లో అందుబాటులో ఉంటామని చెబుతున్నాం. ప్రస్తుతం 20 నుంచి 25వరకు ఓపీ వస్తున్నారు. 2018 సంవత్సరం నుంచి డాక్టర్ల నియామకాలు లేవు.

– జి. లలిత, ఇన్‌చార్జ్ వైద్యాధికారిణి

ఆలేరును అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



ఆలేరులో మున్సిపల్ సమావేశంలో పాల్గొన్న ఎంపీ, ప్రభుత్వ విప్

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరురూరల్): ఆలేరు మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణంలో నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దన్నారు. సేకరించిన చెత్త చెదారాన్ని వాగులో వేయొద్దని..డంపింగ్ యార్డుకు తరలించాలని సూచించారు. అనుమతులు లేకుండా అక్రమ నిర్మా ణాలు చేపడితే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసి నిర్మాణాలు చేపడితే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కేంద్ర నుంచి రావాల్సిన అర్బన్ డెవలప్‌మెంట్ నిధులను గత ప్రభుత్వం తెచ్చుకోలేదన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కమిషనర్ లక్ష్మి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గోవధను నియంత్రించాలి

రాజాపేట : గోవధను నియంత్రించాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ఐ సుధాకర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు భోగ జ్ఞానేందర్, జిల్లా ఉపాధ్యక్షులు బూర్గు సంతోష్‌రెడ్డి, బజరంగ్ దళ్ జిల్లా కోఆర్డినేటర్ మార్క శ్రవణ్ కుమార్, అమర్, శ్రీధర్, పబ్బోజు శ్రీధర్, రేగొండ మాధవ్, వెంకటేశ్, కృష్ణ, చింటు, ప్రవీణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

ఆత్మకూరు(ఎం): మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్‌గా ఎలిమినేటి లోకేశ్వర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. లోకేశ్వర్‌రెడ్డి కలెక్టరేట్ నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన విక్టర్‌జోబ్ దేవరకొండకు బదిలీపై వెళ్లారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

బీబీనగర్ : మండలంలోని నెమురగొముల, జమీలాపేట, జియాపల్లి, రాయరావుపేట గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ మనోహర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. 33కేవీ విద్యుత్ లైన్‌లో మరమ్మతులు ఉన్నందున సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ హుస్సేన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కేంద్రంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న విద్యుత్ స్తంభాలను జరిపేందుకు, పాత బస్టాండ్ నుంచి కొత్త బస్టాండ్ వరకు నూతన విద్యుత్ స్తంభాలకు లైన్లు షిఫ్ట్ చేస్తున్నందున ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

నాలాలపై అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలి



చౌటుప్పల్‌లోని నాలాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

- ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్ : పట్టణంలోని పలు ప్రాంతాల్లోని నాలాలను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని పలు కాలనీల్లో ఆయన పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఊర చెరువును సందర్శించారు. అనంతరం తన క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ, ఆర్‌అండ్‌బీ, ట్రాన్స్‌కో అధికారులతో సమీక్ష సమావేశంక్ష నిర్వహించారు. బెల్టు దుకాణాలను, గంజాయి, డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఏసీపీ పటోళ్ల మదుసూధన్‌రెడ్డి, సీఐ అశోక్‌రెడ్డిలను ఆదేశించారు. ఆరు నెలల్లో మున్సిపాలిటీని మోడల్‌గా తీర్చిదిద్దేందుకు అనుగుణంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరనాయక్, ఆర్‌అండ్‌బీ డీఈ షెహనాజ్, ట్రాన్స్‌కో ఏఈ సతీష్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బ్లాక్, మున్సిపల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ గౌడ్, బోయ దేవేందర్, కౌన్సిలర్లు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



రామన్నపేట: పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : ప్రతిఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని బోగారం గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి, శ్రీ రేణుకాఎల్లమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో శుక్రవారం ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న సూరారం ఎంపీటీసీ దోమల సతీష్‌ను పరామర్శించారు. సిరిపురంలో ఇటీవల మృతిచెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాస్‌రెడ్డి తల్లి కమలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన వెంట తాజా మాజీ సర్పంచ్ అంతటి పద్మా రమేష్, మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమారమేష్, ఎంపీటీసీలు వేమవరపు సుధీర్‌బాబు, గొరిగె నర్సింహ, కమ్మంపాటి శ్రీనివాస్, కన్నెబోయిన బలరాం, మేడి రామలింగం, కూనూరు శ్రీనివాస్, ముత్తయ్య, జెల్ల శ్రీనివాస్, కందగట్ల శ్రీనివాస్, బొడ్డుపల్లి రాజు, గర్దాసు విక్రం, వనం నర్సింహ, మేడి క్రిష్ణ, ఆవుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



భువనగిరి రూరల్ : చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎంపీపీ నరాల నిర్మల

భువనగిరి రూరల్ : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం తీర్చిదిద్దుతుందని ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని బస్వాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భాగంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన 8వ తరగతి విద్యార్థిని జూపల్లి తరుని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, లింగయ్య, శ్రీధర్ రావు, అంగన్‌వాడీ టీచర్లు రేణుక పాల్గొన్నారు. మండలంలోని అనాజీపురం గ్రామంలో సామూహిక అక్షరాభ్యాసాన్ని ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షురాలు గునుగుంట్ల కల్పన శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బాబురావు, ఉపాధ్యాయులు కష్టయ్య, కవిత, అంగన్‌వాడి టీచర్ సువర్ణ, బొల్లెపల్లి అనిల్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం–1లో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో అక్షరాభాస్యం చేయించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీప్రైమరీ విద్య పూర్తి చేసుకున్న 8 మంది చిన్నారులకు సర్టిఫికేట్లు అందజేసి స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతిలో చేర్పించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి ప్రభాకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి, విజయలక్ష్మి, జంగమ్మ పాల్గొన్నారు.

చెరువు ఆక్రమణను అరికట్టాలి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ చెరువును ఆక్రమణను అరికట్టాలని కోరుతూ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ వెంకట్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు డొప్ప శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కానుగు పోచయ్య , ఉపాధ్యక్షుడు చెక్క రమేశ్, దాసమోని రాజు, వెంకటయ్య, వెంకటేశ్, ప్రవీణ్, లక్ష్మమ్మ, స్వరూప పలువురు మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు

భువనగిరిటౌన్ : బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని బాలల సంరక్షణ జిల్లా అధికారి పి.సైదులు అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణంలో పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఆయన వెంట బండారు జయశ్రీ, చందనేశ్వరి తదితరులు ఉన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దరావులపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం గ్రామానికి చెందిన వర్కాల రియాన్స్ గౌడ్ జన్మదినం సందర్భంగా నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు యాదగిరి, ఉపధ్యాయులు ప్రభాకర్, శ్రీనివాస్, మధు, వర్కాల రమేశ్‌గౌడ్, భానుచందర్, అజయ్‌గౌడ్, పంతంగి వినయ్‌చారి, విఘ్నేశ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన సేవా కేంద్రం ప్రారంభం

ఆత్మకూరు(ఎం): ఎంపీ ఎన్నికల సందర్భంగా మూసేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని శుక్రవారం తిరిగి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించినట్లు ఎంపీడీఓ ఎస్‌డీ నిరంజన్ వలీ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో కల్యాణ మహోత్సవం



భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న అర్చకులు



పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ ఐలయ్య

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలో శుక్రవారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు వడిబియ్యం పోశారు. అనంతరం కేసరి వెంకటేశ్ వీనత దంపతులు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విష్ణుసాహస్రపారాయణ, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాల పలువురిని ఆకట్టుకున్నాయి. సాయంత్రం స్వామి అమ్మవార్లను దివ్య విమాన రథంపై ప్రధాన వీధుల్లో ఊరేగింపుగా రథోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చింతకింది రామదాసు, వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, ట్రస్టు సభ్యులతో పాటు మాజీ సర్పంచ్ శ్రవణ్, ఎంపీటీసీ రేణుక, పెంటయ్య గౌడ్, బాబూరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

రాజాపేట : ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ శ్రవణ్, ఎంపీటీసీ బుడిగె రేణుక పెంటయ్య గౌడ్, మహేందర్ గౌడ్, రమేష్, యాదేష్, లక్ష్మారెడ్డి, గణేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్ర చిహ్నాన్ని రూపొందించాలి



భువనగిరిరూరల్ : వినతిపత్రం అందజేస్తున్న డీఎస్పీ నాయకులు

భువనగిరి రూరల్ : భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర నూతన చిహ్నాన్ని రూపొందించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల ఇన్‌చార్జ్ వెలువర్తి శ్రీకాంత్ మహారాజ్ డిమాండ్ చేశారు. ధర్మ సమాజ్ పార్టీ తరఫున రాష్ట్ర నూతన చిహ్నానికి సంబంధించి పలు సూచనలతో కూడిన వినతిపత్రాన్ని శుక్రవారం తహసీల్దార్ అంజిరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల నాయకులు జమ్ముల శ్రీకాంత్, రాంబాబు, దేవేందర్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర నూతన చిహ్నాన్ని రూపొందించాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కృష్ణకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొప్పు సంజీవ్, జలెందర్, సాయికుమార్, సందీప్, నగేష్, నవీన్, మధు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



చెరువు కట్టను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

భువనగిరిటౌన్ : పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరి పెద్ద చెరువును ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు కట్ట మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ శాఖ అధ్యక్షులు కూర వెంకటేశం, నాయకులు పోత్నక్ ప్రమోద్‌కుమార్, మజహర్, బీసుకుంట్ల సత్యనారాయణ, అవైస్‌చిస్తీ తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



బీబీనగర్: మాట్లాడుతున్న ఎంపీపీ సుధాకర్

బీబీనగర్: మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎంపీపీ సుధాకర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ వాకిటి గణేష్‌రెడ్డి, తహసిల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రానికి చెందిన మాదరమోని ఇంద్రపాల్(23) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి తల్లిదండ్రులు శ్రీనుభాగ్యమ్మలను శుక్రవారం పలువురు పరామర్శించారు. మాతృదేవోభవ అనాథాశ్రమ వ్యవస్థాపకుడు గట్టు గిరి రూ.10వేలు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పల లింగస్వామి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు.

రాఘవుల నరేందర్‌కు పరామర్శ



రాఘవుల నరేందర్‌ను పరామర్శిస్తున్న పాశం భాస్కర్

యాదగిరిగుట్ట: అనారోగ్యంతో బాధపడుతున్న పట్టణానికి చెందిన బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్‌ను శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ పరామర్శించారు. ఆయన వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్‌గౌడ్, జిల్లా కార్యదర్శి కాధూరి అచ్చయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి యాదవ్, రమేష్, విజయ్, దేవేందర్, పలుగుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏనుగుల మోహనన్నకు నివాళి

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని కమటంగూడెం గ్రామంలో కామ్రేడ్ ఏనుగుల మోహనన్న వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జనార్దన్, డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్, ఉదయ్, ఏనుగుల నర్సక్క, జీవన తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ బ్యాంకు నుంచి ఓట్లు తొలగించడం అన్యాయం

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నుంచి ఓట్లు తొలగించడం అన్యాయమని బ్యాంకు వాటాదారుడు కొంక లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రూ.600 వాటాధనం(షేర్ క్యాపిటల్) తీసుకుని బ్యాంకులో ఓటు హక్కు కల్పించారని అన్నారు. షేర్ క్యాపిటల్ రూ.1000కి పెంచి మొత్తం 6వేలకు పైగా మందికి ఓటు హక్కు కల్పించారన్నారు. అయితే ఇటీవల బ్యాంకు వాటాదారులకు కనీసం సమాచారం ఇవ్వకుండా, నోటీస్ బోర్డులో పెట్టకుండా వాటాధనాన్ని రూ.5వేలకు పెంచి, రూ. 5వేలు చెల్లించినవారికే ఓటుహక్కు కల్పించారన్నారు. ఈ విషయం తెలియక సుమారు 4వేల మంది వాటాదారులు తమ ఓటుహక్కును కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం 2301 మందికి మాత్రమే ఓటు హక్కు ఉందన్నారు. ఆర్‌బీఐ నిబంధనలకు విరుద్ధంగా, ఇటు సహకార సంఘాల బైలాలో లేనివిధంగా ఓట్లు తొలగించడం దారుణమన్నారు. బ్యాంకు పాలకవర్గం ఏకపక్ష విధానాల వల్ల వాటాదారులు తమ ఓటు హక్కును కోల్పోయారని అన్నారు. వెంటనే ఉన్నతాధికారులు విచారణ జరిపించాలన్నారు. బ్యాంకు ఎన్నికలను తాత్కాలికంగా నిలిపివేసి, అర్హులందరికీ తిరిగి ఓటుహక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.

రైతులకు రుణాలు ఇవ్వాలని ధర్నా

రామన్నపేట : రైతులకు రుణాలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లాఅధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఏపీజీవీబీ, కెనరా బ్యాంకుల ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం బ్యాంకు మేనేజర్లకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గన్నెబోయిన విజయభాస్కర్, కందుల హన్మంత్, గాదె నరేందర్, బావండ్లపల్లి బాలరాజు, నీల ఐలయ్య, అంబటి సురేందర్‌రెడ్డి, పిట్టల శ్రీను, మెట్టు శ్రవన్, కంకల శేఖర్, గ్గంగదేవి అంజయ్య, గుంజె సైదులు, వలమల్ల నర్సింహ, జనపాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నక్ష బాట కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలి

వలిగొండ : మండలంలోని కేర్చి పల్లి నుంచి జంగారెడ్డి పల్లెకు రైతులు వెళ్లే ప్రభుత్వ నక్ష బాటను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు శుక్రవారం స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సత్తయ్య, రామచంద్రయ్య, మల్లయ్య, డాంగేయ, యాదగిరి, వెంకటేష్, సోమయ్య, సత్తిరెడ్డి, బుచ్చిరెడ్డి, జంగయ్య, సతయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

దుండగులను శిక్షించాలి

భువనగిరి క్రైమ్ : పట్టణంలోని ఉప్పలమ్మ దేవాలయాన్ని కూల్చిన దుండగులను శిక్షించాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పట్టణ ఎస్‌హెచ్‌ఓకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున చారి, సాల్వేరు వేణు, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, బీజేపీ పట్టణ అధ్యక్షుడు రత్నపురం బల్‌రాం, కత్నపురం శ్రీశైలం, సుర్వి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రం మహిళా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవ్రంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా బొమ్మరబోయిన రాధ, ప్రధాన కార్యదర్శిగా మంగలిపెళ్లి భవాని, ఉపాధ్యక్షులుగా గంగనబోయిన సత్తమ్మ, కార్యవర్గ సభ్యులుగా రాసమల్ల గంగమ్మ, పూస దీప, చెరుక గా లమ్మ, రాసమల్ల సైదమ్మ, గంగనబోయిన మాధవి, చెరుకు సత్తమ్మ ఎన్నికయ్యారు.



నూతన కమిటీ సభ్యులు